హౌస్ మానిటరింగ్‌ను వినియోగించుకోవాలి

ప్రజాశక్తి–రాజమహేంద్రవరం సిటీ

జిల్లా వ్యాప్తంగా, ఇంటి దొంగతనాలను నివారించడానికి, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం లాక్డ్ హౌస్ మోనిటరింగ్ సిస్టంను ప్రజలు వినియోగించుకోవాలని జిల్లా ఎస్‌పి డి.నరసింహ కిషోర్ తెలిపారు. ఈ సౌకర్యం పూర్తిగా ఉచితమని తెలిపారు. సెలవుల కోసం ఇంటి నుంచి బయటకువెళ్లేటప్పుడు ఆభరణాలు, విలువైన వస్తువులను బ్యాంక్ లాకర్లలో దాచుకోవాలని, ఇంటిని చూసేందుకు స్థానిక పోలీస్ స్టేషన్, విశ్వసనీయ వ్యక్తులకు మాత్రమే సమాచారం ఇవ్వాలని సూచించారు. ప్రయాణ ప్రణాళికలను సోషల్ మీడియాలో లేదా ఇతరులకు వెల్లడించవద్దని తెలిపారు. అనుమానాస్పద వ్యక్తులు ఎవరైనా కనిపిస్తే వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్‌కు, డయల్ 112కు సమాచారం ఇవ్వాలని సూచించారు.

అవసరం లేకున్నా ఆపరేషన్..

- ప్రయివేటు ఆస్పత్రుల్లో దందా..!
- ఉమ్మ నీరు లేదనే పేరుతో వ్యాపారం
- పెరుగుతున్న శస్త్ర చికిత్సలు
- గర్భిణులకు తప్పని అవస్థలు

ప్రజాశక్తి – కాకినాడ ప్రతినిధి

ప్రయివేటు ఆసుపత్రుల యాజమాన్యాలు కాసులకు కక్కుర్తి పడి రోగుల జేబులను ఖాళీ చేస్తున్నాయి. వారి అవసరాలను ఆసరాగా చేసుకుంటూ వైద్యాన్ని వ్యాపారమయంగా మార్చేస్తున్నారు. చిన్న, చిన్న రోగాలకు సైతం అవసరం లేకున్నా రక్త పరీక్షలు, స్కానింగ్‌ల పేరుతో పెద్ద ఎత్తున దోపిడీకి పాల్పడుతున్నాయి. ఓపి ఫీజు నుంచి మొదలుకుని చికిత్స, మందులు, రూమ్ రెంటలు, వైద్యం ఫీజుల పేరుతో కొన్ని ప్రయివేటు ఆసుపత్రులు రూ.లక్షల్లో గుంజుతున్నాయి. ఈ నేపథ్యంలోనే గర్భిణులు వైద్యం కోసం వెళితే అవసరం ఉన్నా, లేకున్నా శస్త్ర చికిత్సలు చేస్తూ రూ.లక్షల్లో ఫీజులు వసూలు చేస్తున్న సందర్భాలు నెలకొంటున్నాయి. ఉమ్మనీరు తక్కువగా ఉందని, బలహీనంగా, రక్తహీనతతో బాధపడుతున్నారని ఇలా వివిధ కారణాలతో శస్త్ర చికిత్సలకే ప్రాధాన్యత ఇస్తున్నారు. అతి తక్కువ సంఖ్యలోనే సాధారణ ప్రసవాలు చేస్తున్న పరిస్థితి నెలకొంది.

ప్రయివేటు ఆసుపత్రులలో అధిక వసూళ్లు

ప్రయివేటు ఆసుపత్రిలలో సాధారణ కాన్పుకి రూ.20 వేలు నుంచి రూ.30 వేల వరకూ వసూలు చేస్తున్నారు. సిజేరియన్‌కి రూ.40 వేల నుంచి మొదలుకుని ఆయా ఆసుపత్రుల పరిస్థితులను బట్టి రూ.లక్ష వరకూ వసూలు చేస్తున్నాయి. దీంతో సాధారణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పలు ప్రభుత్వాస్పత్రులలో సరైన సౌకర్యాలు లేకపోవడంతో ప్రాణ భయంతో అనేక మంది ప్రయివేటు ఆసుపత్రులను ఆశ్రయిస్తూ అప్పుల పాలవుతున్నారు. తప్పనిసరి పరిస్థితిల్లో గత్యంతరం లేక ఇలా చేయాల్సి వస్తుందంటూ పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నొప్పులు అధికంగా రావడం ఉమ్మనీరు తక్కువ ఉందనే కారణంతో ప్రయివేటు ఆస్పత్రిలో రోగులను భయాందోళనలకు గురిచేసి భారీగా సొమ్ములు గుంజుతున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

శస్త్ర చికిత్సలే అధికం

ఈ ఏడాది ఇప్పటి వరకు ప్రభుత్వ ఆసుపత్రులలో 8979 ప్రసవాలు జరగా ఇందులో 5310 సాధారణ ప్రసవాలు కాగా 3669 ఆపరేషన్లు జరిగాయి. అయితే ప్రయివేటు ఆసుపత్రులలో మాత్రం ఇప్పటివరకు 5292 ప్రసవాలు జరగగా అందులో 1351 సాధారణ కాన్పులు కాగా 3941 ఆపరేషన్లు చేశారు. 80 శాతం ఆపరేషన్లే నిర్వహించారు. గతం నుంచి ప్రయివేటు ఆస్పత్రుల్లో డెలివరీ గణాంకాలు ఒకసారి పరిశీలిస్తే 2022లో 13794 కాన్పులు జరగ్గా అందులో 3916 సాధారణ ప్రసవాలు, 9878 ఆపరేషన్లు జరిగాయి. 2023లో 14053 కాన్పులు జరగ్గా అందులో 6090 సాధారణ ప్రసవాలు, 7963 ఆపరేషన్లు చేశారు. 2024లో 10701 కాన్పులు జరగ్గా అందులో 5048 సాధారణ ప్రసవాలు, 5653 ఆపరేషన్లు చేశారు. అవసరం లేకుండా ఆపరేషన్లు చేస్తుండడం వల్ల బిడ్డ పుట్టిన తరువాత అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. రక్తహీనతతో బాధపడుతున్నారు. వెన్నెముక, నడుము నొప్పితో ఎక్కువ మంది ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఇతర అనారోగ్య సమస్యలను నిత్యం భరిస్తున్న పరిస్థితి ఏర్పడింది.

వసతుల లేమితో ప్రయివేటు వైపు

ప్రభుత్వాస్పత్రుల్లో గర్భిణులు కాన్పు కోసం అనేక కష్టాలు పడుతున్నారు. వసతుల లేమితో ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు. మాతా, శిశు సంరక్షణను సైతం ప్రభుత్వం ప్రచారానికి వాడుకుంటుంది తప్ప ఆచరణలో ప్రభుత్వాస్పత్రులలో గర్భిణులు, తల్లులకు కావాల్సిన వైద్య సదుపాయాలు, పౌష్టికాహారం సక్రమంగా కల్పించడం లేదు. ఫలితంగా జిల్లాలో మాతృ, శిశు మరణాల సంఖ్య పెరుగుతూనే ఉంది. ఇటీవల కాలంలో కాకినాడ జిజిహెచ్‌తో పాటు పిఠాపురం ఏరియా ఆసుపత్రిలో పూర్తిస్థాయిలో వైద్య సదుపాయాలు అందక ఇద్దరు తల్లులు మృతి చెందారు. దీంతో బంధువులు తీవ్రస్థాయిలో ఆందోళన వ్యక్తం చేస్తూ ప్రభుత్వ ఆసుపత్రుల నిర్వహణ తీరుపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు.

జిజిహెచ్‌లోనే అధిక ప్రసవాలు

జిల్లాలో ఉన్న అన్ని పిహెచ్‌సిలు, సామాజిక ఆరోగ్య కేంద్రాలు, ఏరియా ఆసుపత్రులలో కంటే ఒక్క కాకినాడ జిజిహెచ్‌లోనే అధికంగా ప్రసవాలు జరిగాయి. ఇదిలా ఉండగా అన్ని ప్రయివేటు ఆసుపత్రులలో అధికారుల లెక్కల ప్రకారం 48 శాతం కాన్పులు ప్రయివేటు ఆస్పత్రులలోనే జరగడం విశేషం. అయితే అనాధికారకంగా ఈ సంఖ్య ఇంకా ఎక్కువే ఉంటుంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం స్పందించి ప్రభుత్వ ఆసుపత్రులలో సౌకర్యాలను మెరుగు పరచడంతో పాటు ప్రయివేటు ఆసుపత్రులలో అవసరం లేకున్నా చేస్తున్న శస్త్ర చికిత్సలను నిర్మూలించేలా ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందని పలువురు కోరుతున్నారు.

కొవ్వూరు సర్కిల్ కార్యాలయంలో మాట్లాడుతున్న ఐజి అశోక్‌కుమార్

మహిళా రక్షణకు ప్రత్యేక సాంకేతిక పరిజ్ఞానం

ప్రజాశక్తి–కొవ్వూరు, గోపాలపురం, దేవరపల్లి

కొవ్వూరు మహిళలు, యువతుల రక్షణకు ప్రత్యేక ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగిస్తున్నామని ఏలూరు రేంజ్ ఐజి జివిజి.అశోక్ కుమార్ ప్రకటించారు. బుధవారం ఆయన కొవ్వూరు రూరల్ పోలీస్ సర్కిల్ కార్యాలయాన్ని తనిఖీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కొవ్వూరులో పట్టణ పోలీస్ స్టేషన్ నూతన నిర్మాణానికి స్థల పూర్తి కేటాయింపు చేయాల్సి ఉందన్నారు. భవన నిర్మాణానికి అవసరమైన నిధుల కోసం స్థానిక ఎంపిఓ కృషి చేస్తున్నారని తెలిపారు. సిబ్బంది కొరత, సిసి కెమెరాల కొరత త్వరలో పరిష్కరిస్తామన్నారు. గోదావరి పుష్కరాల ఏర్పాట్లపై సమీక్షా సమావేశాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. **దేవరపల్లి** దేవరపల్లి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయాన్ని ఐజి అశోక్ కుమార్ తనిఖీ చేశారు. **గోపాలపురం** పోలీస్ స్టేషను ఐజి అశోక్‌కుమార్ తనిఖీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు తెలిపారు. మహిళల భద్రతకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. ఆయన వెంట జిల్లా ఎస్‌పి డి.నరసింహ కిషోర్, డిఎస్‌పి జి.దేవకుమార్, సిఐలు జి.విజయబాబు, పి.విశ్వం, నాగేశ్వరనాయక్, అనసూరి శ్రీనివాస్, ఎస్‌ఐలు పి.మనోహర్, శివ గణేష్ పాల్గొన్నారు.

నిర్మాణాల్లో ప్లాన్ తేడా ఉంటే చర్యలు

ప్రజాశక్తి–రాజమహేంద్రవరం సిటీ

నగరంలో నిర్మాణ దశలో ఉన్న భవనాలకు, వాటి ప్లానింగ్‌కు మధ్య వ్యత్యాసం ఉంటే తక్షణమే చర్యలు తీసుకోవాలని టౌన్ ప్లానింగ్ అధికారులను కమిషనర్ రాహుల్ మీనా ఆదేశించారు. బుధవారం ఉదయం గాంధీనగర్ 4, గాదాలమ్మ నగర్ పరిసర ప్రాంతాలలో ఆయన పర్యటించారు. స్థానికంగా నిర్మిస్తున్న నూతన భవనాలకు సంబంధించిన పట్టణ ప్రణాళిక విభాగం అనుమతులను తనిఖీ చేశారు. వివిధ భవనాలకు సంబంధించి కొలతలను పరిశీలించారు. బహుళ అంతస్తు భవనాలు నిర్దేశిత ప్లాన్ ప్రకారం నిర్మిస్తేనే ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ జారీ చేస్తామని స్పష్టం చేశారు. అనంతరం టౌన్ ప్లానింగ్ సిబ్బందితో మాట్లాడుతూ.. ప్లాన్‌కి విరుద్ధంగా నిర్మాణం జరిగే వాటికి నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. ఆయన వెంట డిప్యూటీ సిటీ ప్లానర్లు నాయుడు, పి.శ్రీనివాస్, ఇతర టౌన్ ప్లానింగ్ సిబ్బంది ఉన్నారు.

అధికారులతో మాట్లాడుతున్న కమిషనర్ రాహుల్ మీనా

వృద్ధులు, అనాథలకు సేవ చేయాలి : ఎంఎల్‌ఎ వాసు

ప్రజాశక్తి–రాజమహేంద్రవరం సిటీ

వృద్ధులకు, అనాథలకు సేవ చేయడం ద్వారా పార్టీకి మంచి పేరు తీసుకు రావాలని రాజమహేంద్రవరం సిటీ ఎంఎల్‌ఎ ఆదిరెడ్డి శ్రీనివాసరావు సూచించారు. గౌతమీ జీవకారుణ్య సంఘం ఆధీనంలో గోదావరి గట్టున ఉన్న సత్రం నిర్మాణం, వంట గది బ్లాక్ నిర్మాణానికి 2027 పుష్కరాలను పురస్కరించుకుని రాష్ట్రం ప్రభుత్వం నుంచి రూ.2.80 కోట్లు మంజూరు చేయించిన నేపథ్యంలో వాసును తిలక్ రోడ్డులోని ఆయన కార్యాలయంలో కమిటీ సభ్యులు బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు. నూతన కమిటీ సభ్యులు సేవా భావంతో వృద్ధులు, అనాథలకు సేవ చెయ్యాలన్నారు. గౌతమీ జీవకారుణ్య సంఘం ఛైర్మన్ వర్రే శ్రీనివాసరావు, డైరెక్టర్లు మిస్కా జోగినాయుడు, కందికొండ అనంత్, పాలిక సతీష్, కడియాల శ్రీలత, పోలాకి శ్రీదేవి, మన్నే రాజు, బొమ్మరదేవర సత్య శ్యామల, ఎం.భాగ్యలక్ష్మి, గుంటల సంజీవరావు, ఇఒ పితాని తారకేశ్వరరావు పాల్గొన్నారు.

ఎంఎల్‌ఎను కలిసిన కమిటీ నాయకులు

గోపాలకృష్ణకు ఘన నివాళి

ప్రజాశక్తి–తాళ్లపూడి

అందరితో స్నేహపూర్వంగా ఉండే పాత్రికేయుడు నందూరి గోపాలకృష్ణ వ్యక్తిత్వం మరువలేనిదని పలువురు అన్నారు. ఇటీవల మృతి చెందిన గోపాలకృష్ణ సంతాప సభ తాళ్లపూడి మండల కార్యాలయంలో బుధవారం నిర్వహించారు. ఎంపిడిఒ ఎస్.వేణుగోపాల్ రెడ్డి, డిప్యూటీ ఎంపిడిఒ వీరన్న అధ్యక్షతన తాళ్లపూడి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ జొన్నకూటి ప్రమోద్ కుమార్ తదితరులు గోపాలకృష్ణ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎపిఒ రమాదేవి, రిటైర్డ్ ఎంఇఒ ఆంజనేయులు, వివిధ శాఖల సిబ్బంది అధికారులు పాల్గొన్నారు.

ఘనంగా వినియోగదారుల దినోత్సవం

ప్రజాశక్తి–రాజమహేంద్రవరం సిటీ

వినియోగదారుల హక్కులు, బాధ్యతలపై ప్రతి ఒక్కరూ స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలని ఇన్‌ఛార్జి కలెక్టర్ కె.మేఘా స్వరూప్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక దానవాయిపేటలోని ఎస్‌కెవిటి ఇంగ్లీష్ మీడియం స్కూల్లో పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ వినియోగదారుల దినోత్సవంలో ఆయన పాల్గొని మాట్లాడారు. వినియోగదారుల హక్కులను కాపాడాలనే ఉద్దేశంతో 1986 డిశంబర్ 24న వినియోగదారుల చట్టం అమల్లోకి వచ్చిందన్నారు. మారుతున్న పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని 2019లో చట్ట సవరణ చేసినట్టు తెలిపారు. దీని ద్వారా ఇ– కామర్స్ లావాదేవీలను చట్టం పరిధిలోకి తీసుకు వచ్చినట్లు తెలిపారు. వినియోగదారుల వేదిక జిల్లా జడ్జి వైవిఎస్‌వి.ప్రసాద్ మాట్లాడుతూ జిల్లా కన్స్యూమర్ కోర్టుకు వచ్చే ఫిర్యాదులను త్వరగా పరిష్కరిస్తామన్నారు. వినియోగదారులు నామమాత్రపు ఫీజుతో నేరుగా లేదా రిజిష్టర్ పోస్టుతో నమోదు చేసుకోవచ్చునన్నారు. దీని ద్వారా తక్షణం పరిష్కరించుకోవచ్చునన్నారు. వినియోగదారుల హక్కులపై ప్రజలు, వినియోగదారులకు అహగాహన కల్పిస్తున్నామన్నారు. హక్కులపై ప్రతి ఒక్కరూ చైతన్యం పొందాలని సూచించారు. డిఎస్‌ఒ వి.పార్వతి మాట్లాడుతూ మాట్లాడుతూ డిజిటల్ న్యాయ పాలన ద్వారా సమర్థ సత్వర పరిష్కారాలు అందిస్తున్నట్టు తెలిపారు. దీనిపై ప్రజలకు వివరించేందుకు జాతీయ వినియోగదారుల దినోత్సవం నిర్వహిస్తున్నామన్నారు. ఆర్‌డిఒ ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ ఏదైనా వస్తువు కొనుగోలు చేసే సమయంలో పూర్తి వివరాలు తెలుసుకునే అవకాశం ఉందన్నారు. ఆ వస్తువులో నాణ్యత లోపిస్తే దాన్ని తిరస్కరించే అవకాశం వినియోగదారునికి ఉందన్నారు. డిఎస్‌పి వి.విద్య మాట్లాడుతూ నేటి రోజుల్లో ఆన్‌లైన్ మార్కెటింగ్ ద్వారా వినియోగదారులు మోసపోతున్న అనేక సంఘటనలు వెలుగులోకి వస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో డిసిపిసి సభ్యులు జి.అనంతరావు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న జెసి మేఘా స్వరూప్

బాల్య వివాహ ముక్త్ భారత్‌పై అవగాహన

ప్రజాశక్తి – ఉండ్రాజవరం

మండలం తాడిపర్రు, ఉన్నత పాఠశాలలో బుధవారం, ఐసిడిఎస్ సూపర్వైజర్ ఎం.బాల సరస్వతి ఆధ్వర్యంలో బాల్య వివాహ ముక్త్ భారత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ కార్యక్రమం శనివారం ప్రారంభమై, మార్చి 8వ తేదీ వరకూ కొనసాగుతుందని తెలిపారు. కిషోర బాలికలు చదువుకోవాలని, 18 ఏళ్లు నిండే వరకు వివాహం చేసుకోకూడదని తెలిపారు. ఇంట్లో పెద్దలు బలవంతం చేస్తే, గ్రామంలోని ఆశ, ఎఎన్ఎం, అంగన్‌వాడీ కార్యకర్తలకు తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కరుటూరి నరేంద్ర బాబు, విద్యార్థులు, హెచ్‌ఎం, అంగన్వాడీ కార్యర్తలు పివిబి.గిరిజ, పిఎస్‌కె.రాణి, ఎం.కృప, కె.అనంత లక్ష్మి పాల్గొన్నారు.

బీచ్ వాలీబాల్ పోటీలకు ఊనగట్ల విద్యార్థినులు

ప్రజాశక్తి–చాగల్లు

ఊనగట్ల జెడ్‌పి పాఠశాల విద్యార్థినులు పంతకాని లాస్య, కంచర్ల హనీ రాష్ట్రస్థాయి బీచ్ వాలీబాల్ పోటీల్లో ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా ద్వితీయ స్థానం సాధించారు. విద్యార్థినిలు అద్భుతమైన ఆటను ప్రదర్శించారు. వారిలో పంతకాని లాస్య జాతీయస్థాయి బీచ్ వాలీబాల్ పోటీలకు ఎంపికయ్యింది. కంచర్ల హనీ స్టాండ్ బైగా జాతీయ స్థాయి బీచ్ వాలీబాల్ పోటీలకు ఎంపికైంది. పంతకాని లాస్య ఈ సంవత్సరం వాలీబాల్, బీచ్ వాలీబాల్ రెండు జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యింది. బీచ్ వాలీబాల్ పోటీలు ఫిబ్రవరిలో కలకత్తాలో జరిగే బీచ్ వాలీబాల్ పోటీలో పాల్గొంటారని హెచ్‌ఎం ఎన్‌వి.రమణ తెలిపారు. విద్యార్థినులు, కోచింగ్ ఇచ్చిన వ్యాయామ ఉపాధ్యాయులు కొయ్య గంగాధరరావును పాఠశాల అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు నందిగం శ్రీనివాసరావు, సొసైటీ అధ్యక్షుడు బొల్లిన శివ నాగేంద్ర, ఎస్‌ఎంసి ఛైర్మన్ కామన శివ, ఉపాధ్యాయలు సిబ్బంది అభినందించారు.

డైనింగ్ షెడ్ ప్రారంభం

ప్రజాశక్తి – సీతానగరం

వంగలపూడిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్మించిన డైనింగ్ షెడ్‌ను బుధవారం ప్రారంభించారు. ప్రొలిఫిక్స్ కార్పొరేషన్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ తమ సామాజిక బాధ్యత నిధులతో ఈ డైనింగ్ షెడ్ నిర్మాణాన్ని చేపట్టింది. ఈ కార్యక్రమానికి ప్రొలిఫిక్స్ సంస్థ ఛైర్మన్, సిఎండి బొల్లి సత్యనారాయణ, డైరెక్టర్ బొల్లి శ్రీదేవి శిలాఫలకం ఆవిష్కరించి, షెడ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులు మధ్యాహ్న భోజనం చేసే సమయంలో ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు ఈ షెడ్ ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. విద్యాభివృద్ధికి తమ సంస్థ ఎప్పుడూ సహకారం అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సమన్వయకర్త నీరుకొండ వీరన్న చౌదరి,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కళాశాల ప్రహరీ గోడకు శంకుస్థాపన

ప్రజాశక్తి–గోకవరం

మండల కేంద్రమైన గోకవరం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రహరీ గోడకు ఎంఎల్‌ఎ జ్యోతుల నెహ్రూ బుధవారం శంకుస్థాపన చేశారు. ఇండియన్ నెట్‌వర్క్ ఫౌండేషన్ ప్రెసిడెంట్ కెవి.రావు ఆధ్వర్యంలో ప్రాజెక్ట్ డైరెక్టర్ కె.బాలకృష్ణరావు ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కళాశాల అభివృద్ధికి ప్రిన్సిపల్ సుధాకర్ రెడ్డి చేస్తున్న కృషిని ఎంఎల్‌ఎ అభినందించారు. టిడిపి నాయకులు దాసరి సీతారామకృష్ణ కళాశాల అభివృద్ధికి తనవంతుగా సాయం అందిస్తానని తెలిపారు. ఎఎంసి ఛైర్మన్ అడపా భరత్ కుమార్, గండేపల్లి మండల అధ్యక్షుడు పోతుల మోహనరావు, గోకవరం మండల అధ్యక్షుడు పిల్లా చంటిబాబు, సొసైటీ మాజీ ఛైర్మన్ దాసరి తమ్మన్న దొర, మంగరౌతు రామకృష్ణ, పాలూరి బోసిబాబు, ఇనుకోటి బాపన్న దొర, గునిపే భరత్, పైలా శ్రీనివాసరావు, పోసిన ప్రసాద్ పాల్గొన్నారు.

శంఖుస్థాపన చేస్తున్న ఎంఎల్‌ఎ జ్యోతుల నెహ్రూ

ప్రకృతి సేద్యంతో జీవన వైవిధ్యం

ప్రజాశక్తి–గోపాలపురం

రసాయన ఎరువులు వాడకుండా ప్రకతి సేద్యంతో పంటలు పండిస్తే భూమి ఆరోగ్యాన్ని, జీవన వైవిధ్యాన్ని కాపాడవచ్చు అని జిల్లా సేంద్రీయ వ్యవసాయ ప్రాజెక్ట్ డైరెక్టర్ టి.తాతారావు అన్నారు. మండలంలోని వాదాలకుంటకు చెందిన గడ జోగేంద్ర ప్రసాద్ వ్యవసాయ క్షేత్రంలో సేంద్రియ పద్ధతిలో చెరకు బట్టీ కేంద్రాన్ని పీడీ టి.తాతారావు, అడిషనల్ డిపిఎం వల్లి ప్రారంభించారు. దేవరపల్లి గోపాలపురం సేంద్రియ వ్యవసాయ సిబ్బంది, రైతులు కలిసి పలు రకాల ఆకుకూరలు, కాయగూరలు వేశారు. బెల్లం తయారీ విధానాన్ని రైతు జోగేంద్ర ప్రసాద్, జిల్లా అధికారులు, సిబ్బందికి వివరించారు. ఈ కార్యక్రమంలో రైతులు జొన్నలగడ్డ రాంబాబు, ఉండవల్లి రామకృష్ణ, సుభాష్ చంద్రబోస్, కాకర్ల శ్రీరామ్, సేంద్రియ వ్యవసాయ సిబ్బంది శ్రీనివాసరావు, సత్యనారాయణ, అరుణ, శేషగిరి, రాజలక్ష్మి, దుర్గాదేవి పాల్గొన్నారు.

ఉపాధి హామీ చట్టం నిర్వీర్యంపై నిరసన

ప్రజాశక్తి – నిడదవోలు రూరల్

ఉపాధి హామీ చట్టం నిర్వీర్యంపై సింగవరంలో కెవిపిఎస్ ఆధ్వర్యంలో బుధవారం నిరసన తెలిపారు. ఉపాధి హామీ చట్టాన్ని చిన్నాభిన్నం చేసి తీసుకొచ్చిన విబిజి రామ్ జీ బిల్లును వెనక్కి తీసుకోవాలని నాయకులు జువ్వల రాంబాబు డిమాండ్ చేశారు. గ్రామీణ భారత దేశానికి మూలస్తంభంగా నిలిచిన మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని మోడీ ప్రభుత్వం తీవ్రంగా దెబ్బతీసిందని విమర్శించారు. ఉపాధి హామీ చట్టం కింద కార్మికులకు హామీ ఇచ్చిన హక్కులను మామూలు పథకంగా మార్చి హక్కులను హరించే కొత్త పథకంలో కుట్ర అని రాంబాబు విమర్శించారు. 26న జరిగే గ్రామ సభల్లో నిరసన తెలపాలని ఆయన పిలుపు ఇచ్చారు.

బీర సత్యకు ప్రథమ బహుమతి

ప్రజాశక్తి – రాజమహేంద్రవరం రూరల్

జాతీయ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన పోటీల్లో ధవళేశ్వర ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థిని బీర సత్య ప్రథమ బహుమతి సాధించింది. తెలిపారు. రాజమహేంద్రవరంలోని ఎస్‌కెవిటి స్కూల్లో జెసి వై.మేఘా స్వరూప్ ద్వారా ఆమె బహుమతి అందుకుంది.

భూముల కొలత, సర్వేపై గ్రామసభ

ప్రజాశక్తి – ఉండ్రాజవరం

వ్యవసాయ భూముల రీ సర్వేలో భాగంగా గ్రౌండ్ ట్రూతింగ్‌పై బుధవారం గ్రామసభ నిర్వహించినట్టు రీ సర్వే డిటి ఎం.హరి ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు పిఎన్‌డి.ప్రసాద్ మాట్లాడుతూ వ్యవసాయ భూముల యజమానులు, రైతుల సమక్షంలో భూమి సరిహద్దులు కొలిచి, వారికి చూపిస్తామని తెలిపారు. అనంతరం రైతులకు, ప్రజలకు అవగాహన కల్పించేందుకు గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కరుటూరి నరేంద్రబాబు, మండల సర్వేయర్ జి.శ్రీనివాస్ పాల్గొన్నారు.

బుజ్జికి ఎంఎల్‌ఎ నెహ్రూ పరామర్శ

ప్రజాశక్తి–గోకవరం

టిడిపి నాయకుడు, మాజీ ఎంపిటిసి పులపర్తి బుజ్జిని ఎంఎల్‌ఎ జ్యోతుల నెహ్రూ బుధవారం పరామర్శించారు. బుజ్జి ఇటీవల ప్రమాదంలో గాయపడ్డారు. ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటున్న బుజ్జిని ఎంఎల్‌ఎ పరామర్శించారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట మార్కెట్ యార్డ్ ఛైర్మన్ అడపా భరత్ కుమార్, టిడిపి మండల అధ్యక్షుడు పోతుల మోహనరావు, మండల కన్వీనర్ పిల్లా చంటిబాబు, మాజీ జెడ్‌పిటిసి పాలూరి బోసి బాబు, మాజీ సొసైటీ ఛైర్మన్ దాసరి తమ్మన్న దొర, మండల ప్రధాన కార్యదర్శి గునిపే భరత్ పాల్గొన్నారు.

కార్టూ'నిజం'



జిల్లావ్యాప్తంగా క్రిస్మస్ సందడి

జిల్లావ్యాప్తంగా క్రిస్‌మస్ సందడి మొదలయ్యింది. చర్చిలను సుందరంగా అలంకరించి ప్రార్థనలకు ఏర్పాట్లు చేస్తున్నారు.

ప్రజాశక్తి–యంత్రాంగం

రాజమహేంద్రవరం సిటీ బైబిల్ క్విజ్, వ్యాస రచన, బైబిల్ పఠనం వంటి పోటీలు నిర్వహించి బహుమతులు ప్రదానం చేస్తున్నారు.

కడియం దుళ్ల అమరావతి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో బుధవారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్కూల్ ప్రిన్సిపల్ మోహన్, కరస్పాండెంట్ సోమశేఖర్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులందరూ పాఠశాల ఆవరణలో ఏంజెల్స్, శాంతాక్లాజ్ వేషధారణలతో అలరించారు. మాట్లాడారు. విద్యార్థులు ప్రదర్శించిన యేసు పుట్టుకకు సంబంధించిన నాటిక ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఎఒ ఎస్. రాంబాబు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ధర్మవరంలో చిన్నారుల వేషధారణలు

దేవరపల్లి దేవరపల్లి భాష్యం స్కూల్లో సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు శాంతాక్లాస్, దేవదూతల వేషధారణలు, నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో భాష్యం స్కూల్ ప్రిన్సిపల్ పి.పేరయ్య నాయుడు, భాష్యం లిటిల్ చాంప్స్ ప్రిన్సిపల్ షేక్ షబానా, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

తాళ్లపూడి క్రీస్తు బోధనలు అందరికీ ఆచరణీయమని శ్రీవిజేత ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రధానోపాధ్యాయుడు డాక్టర్ జొన్నకూటి ప్రమోద్ కుమార్ అన్నారు. పాఠశాలలో బుధవారం మినీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా శాంతాక్లాజ్ వేషధారణలో విద్యార్థి వర్షిత్ అందర్నీ ఆకర్షించాడు. పాఠశాల ఉపాధ్యాయుడు వర్ధన్ రాజు క్రిస్మస్ సందేశం అందించారు. ఉపాధ్యాయిని సలోమి ప్రత్యేక క్రిస్మస్ గీతం ఆలపించారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు. అక్షర సిద్ధి పాఠశాలలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పెద్దేవంలో ఆదర్శ యూత్ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు.

కడియంలో చిన్నారుల నృత్యాలు

కొవ్వూరు ధర్మవరంలోని స్వర్ణ భారతి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అకడమిక్ కోఆర్డినేటర్స్ ఐ.సత్తిరాజు, ఎ.కీర్తి పాల్గొన్నారు.

ఉండ్రాజవరం యేసుక్రీస్తు బోధనలు ప్రధానంగా ప్రేమ, క్షమాపణ, వినయం, నీతి వంటి ఉన్నత విలువలను తెలియజేస్తాయని తహశీల్దార్ పిఎన్‌డి.ప్రసాద్ తెలిపారు. క్రీస్తు బోధనలు, ఇతరులను ప్రేమించడానికి మార్గనిర్దేశం చేస్తాయని తెలిపారు. అనంతరం కేక్ కట్ చేసి వేడుకలు జరుపుకున్నారు.

నేరాలు ఘోరాలు

పేకాట శిబిరంపై దాడి

ప్రజాశక్తి - జగ్గంపేట

మండలంలోని రాజపూడి శివారులో నిర్వహిస్తున్న పేకాట శిబిరంపై పోలీసులు దాడి చేసి నలుగురిని అరెస్టు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...రాజపూడి శివారులో పేకాట శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు వచ్చిన సమాచారంతో ఎస్ఐ టి.రఘునాథరావు సిబ్బందితో కలిసి దాడి చేశారు. ఈ దాడిలో నలుగురిని అరెస్టు చేసి, వారి నుంచి రూ.10,030 నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు. మండల పరిధిలో ఎక్కడైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలు, జూదాలు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ హెచ్చరించారు.

ముగ్గురు యువకులపై కేసు నమోదు

ప్రజాశక్తి - గొల్లప్రోలు

ఒక మహిళ ఇంటిలోకి మద్యం మత్తులో ప్రవేశించి బెదిరించిన ముగ్గురు యువకులపై పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...పట్టణంలో నందిరాయి వీధిలో నివాసముంటున్న ఒక మహిళ ఇంటిలోకి మంగళవారం రాత్రి పట్టణానికి చెందిన ముగ్గురు యువకులు ప్రవేశించారు. మా స్నేహితుడు ఎక్కడ అంటూ ఇంటిలోని సామాన్లు ధ్వంసం చేశారు. ఆ మహిళ కుమార్తెను చంపేస్తామని అసభ్యకర పదజాలంతో బెదిరించారు. ఆ సమయంలో ఆమె కుమారుడు ఇంట్లో లేకపోవడంతో దాడి నుంచి తప్పించుకున్నామని, ఆ ముగ్గురు యువకులతో మాకు ప్రాణహాని ఉందని మహిళ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఎన్.రామకృష్ణ తెలిపారు.

ఆలయంలో చోరీ

ప్రజాశక్తి - మామిడికుదురు

పాశర్లపూడి బాడవ షిరిడి సాయిబాబా ఆలయంలో మంగళవారం రాత్రి చోరీ జరిగింది. గుర్తు తెలియని వ్యక్తులు బాబా వెండి కిరీటం, అభయ హస్తంతో పాటు వెండి సామగ్రి చోరీ గురయ్యారని ఆలయ వ్యవస్థాపకులు గంధం వెంకట స్వామి నాయుడు బుధవారం తెలిపారు. దొంగలు తలుపుల బద్దలు కొట్టి వెండి సామగ్రి తోపాటు హుండీ చోరీ చేశారన్నారు. హుండీని ఎత్తుకుపోయిన దానిలో నగదు తీసుకుని, హుండీని కొబ్బరి తోటల్లో వదిలేశారన్నారు. వెండి వస్తువుల విలువ సుమారు రూ.2 లక్షల పైబడి ఉంటుందని తెలిపారు. దీనిపై బుధవారం పోలీసులకు ఫిర్యాదు చేశామన్నారు. నగరం ఎస్ఐ చైతన్య కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. క్లూస్ టీమ్ సంఘటనా స్థలాన్ని పరిశీలించిన వేలిముద్రలు సేకరించారు.

పడిపోయిన పర్సును అప్పగించిన మెకానిక్

ప్రజాశక్తి - జగ్గంపేట

మెకానిక్‌ను సత్కరిస్తున్న ఎస్ఐ రాంబాబు

తనకు దొరికిన రూ.50 వేల నగదుతో ఉన్న పర్సును స్థానిక సైకిల్ మెకానిక్ పోలీస్ స్టేషన్‌లో అప్పగించారు. వివరాల్లోకి వెళితే...రాంబాబు అనే వ్యక్తి గోకవరం రోడ్డులో బోర్‌వెల్ నిర్వహిస్తున్నారు. నగదును సిడిఎం మెషీన్‌లో డిపాజిట్ చేయమని మంగళవారం రాత్రి తమ వద్ద పనిచేసే వారిని ఎస్‌బిఐ వద్దకు పంపించారు. జివిఆర్ జంక్షన్ వద్ద బైక్ స్కిడ్ అయ్యి ప్రమాదానికి గురికావడంతో నగదు కింద పడిపోయాడు. రాంబాబు ప్రమాద స్థలానికి చేరుకుని వారిని ఆసుపత్రికి తీసుకువెళ్లారు. ప్రమాదానికి గురికావడంతో నగదు విషయాన్ని ఆయన మరిచారు. ప్రమాదం జరిగిన తరువాత అటుగా వెళ్లిన స్థానిక అంబేద్కర్ నగర్‌కు చెందిన సైకిల్ మెకానిక్ కడారి రాజుకు ఆ పర్సు దొరికింది. అతను దానిని జగ్గంపేట పోలీస్ స్టేషన్‌లో అందజేశాడు. దీంతో ఎస్ఐ రఘునాథరావు నగదు రాంబాబుదిగా సిసి ఫుటేజ్ ఆధారంగా గుర్తించారు. నగదు పర్సును బుధవారం ఎస్ఐ రాంబాబుకు అందజేశారు. ఈ సందర్భంగా నిజాయితీ చాటుకుని దొరికిన నగదును పోలీస్ స్టేషన్‌కు అప్పగించిన రాజును ఎస్ఐ శాలువాతో సత్కరించి అభినందించారు.

మరిడమ్మ హుండీల ఆదాయం లెక్కింపు

ప్రజాశక్తి - పెద్దాపురం

హుండీ ఆదాయాన్ని లెక్కిస్తున్న సేవకులు

మరిడమ్మ హుండీల ఆదాయాన్ని బుధవారం లెక్కించారు. ఆలయ అనువంశిక ధర్మకర్త చింతపల్లి శ్రీహర్ష దేవాదాయ శాఖ జిల్లా అధికారి కనకదుర్గ నాగేశ్వరరావు, తనిఖీదారు వడ్డి ఫణీంద్రల సమక్షంలో 120 రోజులకు సంబంధించిన ఆలయ హుండీలను తెరిచి ఆదాయాన్ని లెక్కించారు. సాధారణ హుండీల ఆదాయం రూ.7,12,966, అన్నదాన హుండీల ఆదాయం రూ.60,734 వెరసి రూ.7,73,700 ఆదాయం వచ్చిందని ఆలయ కార్యనిర్వహణాధికారి కె.విజయలక్ష్మి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ఐవి.ప్రసాద్‌శర్మ, ఎన్‌వి.అవధాని, శంకర్, ఆశాధులు రాయి నాని, రామచంద్ర ప్రసాద్, సిబ్బంది, స్వచ్ఛంద సేవకులు పాల్గొన్నారు.

యానాం వార్తలు

నివాళులర్పిస్తున్న ఆర్ఎఒ అంకిత్‌కుమార్, ఇతర అధికారులు

పెరియార్ రామస్వామికి ఘన నివాళి

ప్రజాశక్తి - యానాం

పెరియార్ ఇవి రామస్వామి వర్ధంతిని సమాచార శాఖ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఫెర్రీ రోడ్‌లో ఉన్న ఆయన విగ్రహానికి ఆర్ఎఒ అంకిత్‌కుమార్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రాఘవన్, సిఐ సుందరం, ఎస్ఐ పునిత్‌రాజ్, ఎఎస్ఐ రమణమూర్తి, రాజు పాల్గొన్నారు.

క్రిస్మస్ వేడుకల్లో శ్రీ వేద విద్యార్థులతో చైర్మన్ గుత్తుల రామారావు

శ్రీవేదలో ఘనంగా క్రిస్మస్ వేడుక

ప్రజాశక్తి - యానాం

స్థానిక గోపాల్ నగర్ శ్రీవేద పబ్లిక్ స్కూల్లో క్రిస్మస్ వేడుకలు స్కూల్ డైరెక్టర్లు నీతు, అర్జున్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో స్కూల్ ఛైర్మన్ గుత్తుల గోవిందజయరామారావు పాల్గొని మాట్లాడారు. ఉపాధ్యాయుడు మందాల వీరభద్రరావు క్రిస్మస్ పండుగ ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి బహుమతులు ప్రదానం చేశారు.

ప్రశంస పత్రాలతో విద్యార్థులు, నిర్వాహకులు

నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలి

ప్రజాశక్తి - యానాం

విద్యార్థులు నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవాలని పలువురు సూచించారు. స్థానిక ఎస్ఆర్‌కె ఆర్ట్స్ కళాశాలలో నిర్వహించిన ఫ్యూచర్ యంగ్ లీడర్స్ బూట్ క్యాంప్ బుధవారంతో ముగిసింది. ఈ కార్యక్రమంలో పలువురు అతిథులు పాల్గొని మాట్లాడారు. విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలను ఏవిధంగా అలవర్చుకోవాలి, భవిష్యత్‌ను ఏవిధంగా నిర్మించుకోవాలనే అంశాలపై వివరించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, డిజిటల్ లిటరసీ, ఫైనాన్షియల్ లెట్రిసి, కమ్యూనిటీ మొబలైజేషన్, స్వచ్ఛ సేవ, ఇతర అంశాలను మాట్లాడారు. అనంతరం జిల్లా యువజన అధికారి తిర్రి గోపి చేతులమీదుగా విద్యార్థులకు ప్రశంస పత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వరుగు భాస్కర్‌రెడ్డి, డాక్టర్ టి.ముత్యాలు, ఎస్.శ్రీనివాస్, కె.ప్రసాద్, డాక్టర్ జెవి.సుధాకర్, డాక్టర్ చంద్రశేఖర్, చింతపల్లి కృష్ణసుధాకర్, ఎన్‌వైకె సభ్యుడు మన్నే కిరణ్ పాల్గొన్నారు.

మత్స్యకారునికి రాయితీ ఆటో అందజేత

ప్రజాశక్తి - సామర్లకోట


ఆటో కీని అందజేస్తున్న ఎంఎల్‌ఎ చినరాజప్ప

పిఎం మత్స్య సంపద యోజన పథకంలో మత్స్యకారుడు ఆకుల గోవిందుకు ఆటో, ఐస్ బాక్సులను ఎంఎల్‌ఎ నిమ్మకాయల చినరాజప్ప బుధవారం అందజేశారు. ప్రభుత్వ రాయితీతో పొందిన ఆటోను వినియోగించుకుని ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని ఎంఎల్‌ఎ సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి యువ నాయకుడు నిమ్మకాయల రంగనాగ్, టిడిపి మండల గౌరవ అధ్యక్షులు తోటకూర శ్రీనుబాబు, మండల టిడిపి అధ్యక్షులు ముసిరెడ్డి శ్రీరాములు, మత్స్య శాఖ సహాయ సంచాలకులు ఆర్.లావణ్య, వేట్లపాలెం మత్స్య శాఖ అభివృద్ధి అధికారి రాయి నూకరాజు, మత్స్య సహకార సంఘం అధ్యక్షులు అడపా అప్పలస్వామి, సభ్యులు పాల్గొన్నారు.

కార్మికుని కుటుంబానికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

సరుకులు అందజేస్తున్న జనసేన కార్యకర్తలు

మండలంలోని ఉత్తరకంచి గ్రామానికి చెందిన పారిశుధ్య కార్మికుని కుటుంబానికి జనసేన పార్టీ కార్యకర్తలు ఆర్థిక సాయాన్ని అందించారు. పారిశుధ్య కార్మికుడు కాకడ మహాలక్ష్మి ఇటీవల మృతి చెందాడు. ఈ నేపథ్యంలో జనసేన పార్టీకి చెందిన పలువురు కార్మికుని కుటుంబాన్ని బుధవారం పరామర్శించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ మండల ఉపాధ్యక్షులు శీరం శ్రీను ఆధ్వర్యంలో కార్మికుని కుటుంబానికి నిత్యవసరాలు, కొంత నగదును అందించారు. ఈ కార్యక్రమంలో జనసేన కార్యకర్తలు కుప్పిన శ్రీను, అన్నెం నాగు, బెండా నానాజీ, అనపర్తి రమేష్, కొసనం ఏసు పాల్గొన్నారు.

సిఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

ప్రజాశక్తి - కాకినాడ

చెక్కులు పంపిణీ చేస్తున్న కొండబాబు

ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన చెక్కులను జగన్నాథపురంలోని ఎంఎల్‌ఎ కార్యాలయంలో 18 మంది లబ్ధిదారులకు సుమారు రూ.17.50 లక్షల విలువ చేసే చెక్‌లను ఎంఎల్‌ఎ వనమాడి కొండబాబు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్య చికిత్స నిమిత్తం ఆరోగ్యశ్రీ, ఇన్సూరెన్స్ లభించని బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు తుమ్మల రమేష్, పలివెల రవి అనంతకుమార్, గదుల సాయిబాబా, అంబటి సత్యనారాయణ చిన్న, గెడ్డం పూర్ణచంద్రశేఖర్, బంగారు సత్యనారాయణ, తదితరులు పాల్గొననారు.

టిడిపిలో చేరిన వైసిపి కౌన్సిలర్

ప్రజాశక్తి - పెద్దాపురం

పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎంఎల్‌ఎ చినరాజప్ప

స్థానిక 27వ వార్డు వైసిపి కౌన్సిలర్ పప్పల దుర్గారావు వందమంది అనుచరులతో టిడిపిలో చేరారు. టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రాజా సూరిబాబురాజు ఆధ్వర్యంలో బుధవారం ఎంఎల్‌ఎ నిమ్మకాయల చినరాజప్ప, నిమ్మకాయల రంగనాగ్‌ల సమక్షంలో టిడిపిలో చేరారు. వారికి ఎంఎల్‌ఎ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు రంది సత్యనారాయణ, యాళ్ల వీరబాబు, ఆరిఫ్ ఆలీ, తూర్పు కాపు కార్పొరేషన్ డైరెక్టర్ గెడ్డం పెదకాపు, నూనె రామారావు, కొరిపూరి రాజు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అంకితభావంతో పనిచేసే వారికి గుర్తింపు

ప్రజాశక్తి - గండేపల్లి

పార్టీ పట్ల అంకితభావంతో పని చేస్తే తగిన గుర్తింపు వస్తుందని తమ నియామకాలే ఉదాహరణ అని టిడిపి జిల్లా ఉపాధ్యక్షునిగా ఎంపికైన కందుల చిట్టిబాబు, జిల్లా పార్టీ కార్యాలయ ఇన్‌ఛార్జ్‌గా నియమితులైన కోర్పు సాయితేజ అన్నారు. పార్టీలో నమ్ముకున్న వారికి అన్యాయం జరగదని, పార్టీ పట్ల అంకితభావంతో పనిచేస్తే ఎప్పటికైనా పార్టీ గుర్తిస్తుందని తమ నియామకాల ద్వారా మరో సారి రుజువైందని అన్నారు. తమపై నమ్మకంతో ఈ పదవులు ఇచ్చిన ఎంఎల్‌ఎ జ్యోతుల నెహ్రూ, టిడిపి జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. మండలంలో పార్టీని మరింతగా పటిష్టం చేయడంతోపాటు, పార్టీ కార్యకర్తల అభ్యున్నతికి కృషి చేస్తామని అన్నారు.

టిడిపి అధికార ప్రతినిధిగా వాడ్రేవు

ప్రజాశక్తి - తాళ్లరేవు

టిడిపి అమలాపురం పార్లమెంట్ నియోజకవర్గ కమిటీ అధికార ప్రతినిధిగా వాడ్రేవు వీరబాబు నియమితులయ్యారు. ఈ మేరకు పార్టీ కార్యాలయం నుంచి బుధవారం నియామక ఉత్తర్వులు వెలువడ్డాయని వీరబాబు తెలిపారు. బుధవారం స్థానిక విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ఎంఎల్‌ఎ దాట్ల సుబ్బరాజు, ఎంపి గంటి హరీష్‌మాధుర్, ఎంఎల్‌సి పేరాబత్తుల రాజశేఖరంలకు కృతజ్ఞతలు తెలిపారు.

ప్రజలకు ఎస్‌పి క్రిస్‌మస్ శుభాకాంక్షలు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం సిటీ

ప్రజలు, పోలీసు అధికారులకు, సిబ్బంది, మీడియా సిబ్బందికి జిల్లా ఎస్‌పి డి.నరసింహ కిషోర్ క్రిస్‌మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఆయన ట్లాడుతూ... యేసుక్రీస్తు జన్మదినమైన క్రిస్మస్ పండుగను ప్రతి ఒక్కరూ కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా, ఆహ్లాదకరమైన వాతావరణంలో జరుపుకోవాలని ఆకాంక్షించారు. సాటి మనుషుల పట్ల ప్రేమ, నిస్సహాయుల పట్ల కరుణ, ఆకాశమంత సహనం, శాంతియుత జీవనం వంటి విలువలు మానవాళికి క్రీస్తు అందించిన మహోన్నత సందేశాలని పేర్కొన్నారు.

జ్యోతుల నవీన్‌కు ఘన సత్కారం

ప్రజాశక్తి - గోకవరం

పార్టీ కష్ట కాలంలో ఉన్నప్పుడు జ్యోతుల నవీన్ జిల్లా బాధ్యతలు చేపట్టి పార్టీకి పూర్వ వైభవం తీసుకొచ్చిన నాయకుడని తెలుగు యువత నాయకుడు పల్లెల బాబీ అన్నారు. బుధవారం గోకవరం నుంచి జగ్గంపేట వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. టిడిపి జిల్లా అధ్యక్షునిగా రెండోసారి బాధ్యతలు చేపట్టిన జ్యోతుల నవీన్‌ను వారు మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించారు. నారా లోకేష్ పాదయాత్ర, చంద్రబాబు జిల్లా పర్యటనల్లో నవీన్ ముందుండి నడిపించారిని తెలిపారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రాజకీయాలకు అతీతంగా పాలన సాగిస్తుందన్నారు. ఇచ్చిన ప్రతీ హామీని అమలు చేస్తున్నదని అన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక వైసిపి ప్రభుత్వంపై అసత్య ప్రచారాన్ని సాగిస్తుందన్నారు. సేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తుందని, ఈ కార్యక్రమంలో మాజీ జెడ్‌పిటిసి పాలూరి బోసు బాబు, పోసిన ప్రసాద్, రాయవరపు శ్రీనివాస్, ఆచంట రాజు, జి.సన్యాసిరావు, పాలాడి శ్రీను, సోడిశెట్టి గోపి, వీరబాబు పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి - కొవ్వూరు

ధర్మవరంలో పిఎంజెఎవై పథకంలో రూ.20 లక్షల నిధులతో మంజూరైన రోడ్డు నిర్మాణానికి ఎంఎల్‌ఎ ముప్పిడి వెంకటేశ్వరరావు బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో గారపాటి వెంకట కృష్ణ, సర్పంచ్ నేరేడుమిల్లి నాగమణి, కుందుల మోహన సురేంద్ర, రోహిణి కోమలి, ఎరుబండి వెంకట్రావు, సుంకర సత్తిబాబు పాల్గొన్నారు.

అగస్త్య పాఠశాలలో క్రిస్మస్ వేడుక

ప్రజాశక్తి - కాకినాడ

క్రిస్మస్ వేడుకలో చిన్నారులు

నగరంలోని శాంతినగర్‌లోని శ్రీ అగస్త్య పాఠశాలలో బుధవారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. విద్యార్థులు శాంటాక్లాస్ వేషధారణలో, రంగురంగుల దుస్తుల్లో సందడి చేస్తూ అందరినీ అలరించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ దొడ్డిపట్ల నాగేశ్వరరావు మాట్లాడుతూ మతం ఏదైనా, అది మానవత్వాన్ని నేర్పాలని హితవు పలికారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. వేడుకలను నిర్వహించిన ఉపాధ్యాయ బృందాన్ని యాజమాన్యం అభినందించింది. ఈ కార్యక్రమంలో అకడమిక్ డైరెక్టర్ దొడ్డిపట్ల పల్లవి, ప్రిన్సిపల్ వి.లక్ష్మి, సీనియర్ ప్రతినిధి అల్లుమల్లు ఏలియా, నిర్వాహకులు ఎ.పావని, బి.సువర్ణ, పి.సంధ్య, తదితరులు పాల్గొన్నారు.

ఎవి అప్పారావు రోడ్డులోని విద్యుత్ కాంతులతో నెతంజా చర్చి

ప్రతేక అలంకరణలతోచర్చిలు

ప్రజాశక్తి రాజమహేంద్రవరం సిటీ

క్రైస్తవులు పవిత్రంగా జరుపుకునే క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకుని రాజమహేంద్రవరంలో సందడి నెలకొంది. నగరంలో క్రైస్తవ దేవాలయాలను ప్రత్యేకంగా అలంకరించారు. విద్యుత్ దీపాల అలంకరణలతో ప్రత్యేక కాంతులను వెదజల్లుతున్నాయి. దానవాయిపేటలోని సెయింట్ పీటర్స్, జాంపేట వంతెన వద్ద ఉన్న సెయింట్ పాల్స్, బ్రదరన్ చర్చి, ఎవి.అప్పారావు రోడ్డులో నెతంజా చర్చ్, ఐఎల్‌టిడి జంక్షన్ సెంటర్‌లోని లూథరన్ దేవాలయం, కంబాల చెరువు బైబిల్ బిషన్, లాలాచెరువు రోడ్డులోని జాన్‌వెస్లీ, హోసన్నా మందిర్ వద్ద ప్రత్యేక ఏర్పాటు చేసారు. 150 సంవత్సరాల చరిత్ర కలిగి బ్రిటిష్ కాలంలో నిర్మించిన పురాతన మందిరాలైన సుబ్రహ్మణ్యం మైదానంలోని లూథరన్ దేవాలయం, లూథర్ గిరి ప్రాగణంలోని లూథరన్ సంఘం దేవాలయాలు విద్యుత్ కాంతులతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలి

ప్రజాశక్తి - గండేపల్లి

సమావేశంలో మాట్లాడుతున్న మోహనరావు

మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలని టిడిపి మండల అధ్యక్షులు పోతుల మోహనరావు సూచించారు. బుధవారం మండల మహిళా శక్తి భవనంలో సిఆర్‌పి ఇ.నారీమణి ఆధ్వర్యంలో జరిగిన డ్వాక్రా సంఘాల ప్రతినిధుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మహిళలు ఆర్థికంగా అభివృద్ధి సాధించేలా సిఎం చంద్రబాబునాయుడు ఆనాడు డ్వాక్రా గ్రూపుల వ్యవస్థను తీసుకొచ్చారని గుర్తు చేశారు. నాడు వేల రూపాయలతో మొదలైన ఈ గ్రూపులు నేడు లక్షల రూపాయల్లో మహిళలు రుణం పొంది ఆర్థికంగా అభివృద్ధి సాధిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపినాయకులు బొల్లంరెడ్డి రామకృష్ణ, అధికారులు, మహిళలు పాల్గొన్నారు.

ఆర్యవైశ్యుల బైక్ ర్యాలీ

ప్రజాశక్తి - పిఠాపురం

పాలాభిషేకం చేస్తున్న ఆర్యవైశ్యులు

పోలవరం ప్రాజెక్టుకు పొట్టి శ్రీరాములు పేరును నామకరణం చేస్తే బాగుంటుందని డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్ ప్రతిపాదనకు హర్షం వ్యక్తం చేస్తూ ఆర్యవైశ్యులు పట్టణంలో బుధవారం బైక్ ర్యాలీ నిర్వహించారు. ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షుడు కేతవరపు సత్య యేసుకృష్ణ ఆధ్వర్యంలో జరిగిన ఈ ర్యాలీని ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కోన శ్రీనివాసరావు జెండా ఊపి ప్రారంభించారు. ఉప్పాడ బస్టాండ్ సెంటర్‌లో ప్రధాని నరేంద్రమోడీ, సిఎంచంద్రబాబు, డిసిఎం పవన్‌కల్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చాక ఆర్యవైశ్యులకు అధిక ప్రాధాన్యతిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కుసుమంచి పాపారావు, ఇమ్మిడి శెట్టి ప్రసాద్, బోడా శ్రీను, కె.గుప్తా, కె రాంబాబు, డి.గుప్తా, విశ్వేశ్వరరావు, బాబు, రాజేష్, లచ్చన్న, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

జనార్ధన స్వామి ఆలయానికి హుండీ అందజేత

ప్రజాశక్తి - ఆలమూరు

ఆలమూరులో శ్రీశ్రీదేవి భూదేవి సమేత జనార్ధన స్వామి ఆలయానికి దాతలు హుండీ అందజేశారు. గ్రామానికి చెందిన వ్యాపారవేత్త వెత్సా కోటి సూర్య ప్రకాశరావు, అనంతలక్ష్మి దంపతులు బుధవారం ఆలయ కమిటీ చైర్మన్ బైరిశెట్టి రాంబాబు, ఇఒ బి.నరేంద్ర కుమార్ ల సమక్షంలో ఆలయానికి హుండీని వితరణ చేశారు. అనంతరం నూతన హుండీని మంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక పూజలు చేసి, ప్రారంభించారు. అనంతరం సూరిబాబు దంపతులను ఆలయ కమిటీ సత్కరించి స్వామివారి చిత్రపటాన్ని బహుకరించింది. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

దస్తావేజులు పడిపోయినవి

డా॥బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, ఆత్రేయపురం మండలం, ఆత్రేయపురం గ్రామానికి చెందిన పెన్మెత్స పార్వతి భర్త భాస్కర రాజు అను నేను ఆత్రేయపురం గ్రామం రెవెన్యూ పరిధిలోగల సర్వే నెం.207-2a, 0.47ట్లు భూమికి సంబందించి నా వద్ద గల ఒరిజినల్ దస్తావేజు ది, 08-07-1983 సం॥,877/1983 నెంబరు గల ఒరిజినల్ క్రయ దస్తావేజును ఆత్రేయపురం గ్రామంలో సెంటర్లో జిరాక్సు తీయించుకుని ది.27-10-2025 తేదిన ఇంటికి వెళ్ళుచుండగా ఒరిజినల్ దస్తావేజులు మార్గమధ్యలో జారిపడి పోయినవి. వెతికినప్పటికీ దస్తావేజులు దొరకలేదు. ఎవరికైనా దొరికిన యెడల క్రింద చిరునామాకు తెలియజేయగలరు

పెన్మెత్స పార్వతి
భర్త భాస్కర రాజు , ఆత్రేయపురం (మండలం
డోర్ నెంబరు 1-39, సెల్.9705503242

దస్తావేజులు పడిపోయినవి

డా॥బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా, ఆత్రేయపురం మండలం, ఆత్రేయపురం గ్రామనికి చెందిన పెన్మెత్స అప్పలరాజు గారి కుమారుడు అయినా భాస్కరరాజు అను నేను నా పేరున ఉన్న సర్వే నెం.207-2a లో గల0.90 సెంట్లు భూమికి సంబంధించిన ఒరిజినల్ దస్తావేజులు దస్తావేజు నెం.340/2004రు, దస్తావేజు నెం.794/1995, దస్తావేజు నెం.150/1982 గల ఒరిజినల్ క్రయదస్తావేజులను తీసుకుని నేను ఆత్రేయపురం గ్రామంలో సెంటర్లో గల జిరాక్సు తీసుకుని ది.27-10-2025 తేదీన తీసుకుని ఇంటికి వెళ్ళుచుండగా మార్గమధ్యలో ఒరిజినల్ దస్తావేజులు పడిపోయినవి. చుట్టు ప్రక్కల పరిసర ప్రాంతాలు వెతికిన దొరకలేదు. ఎవరికైనా దొరికినయెడల క్రింది చిరునామాకు తెలియజేయగలరు

పెన్మెత్స భాస్కర రాజు
తండ్రి అప్పలరాజు ఆత్రేయపురం , ఆత్రేయపురం మండలం
డోర్ నెంబర్1-39, సెల్.9705503242

పని ప్రకటన

డా॥బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, అయినవిల్లి మండలం మరియు గ్రామములో వేంచేసియున్న శ్రీ విఘ్నేశ్వర స్వామి వారి దేవస్థానం నకు సంబంధించిన పలు ప్రాంతములు నుండి ఈ దేవస్థానం వచ్చే భక్తులకు మార్గ సూచికలు ఏర్పాటు చేయుట జరిగినది. ప్రస్తుతం వాటికి రంగులు చిన్న చిన్న మరమ్మత్తులు, వెల్డింగ్ సరిచేసి వాటి పై కాంతివంతమైన శ్రీ స్వామి వారి చాయా చిత్రము రాత్రి సమయములలో మెరిసే విధముగా ముద్రించి అతికించుటకు ఆశక్తి గల అర్హులైన వారు సూచిన ఒక్కంటికి ఎంత మొత్తము కోరుచున్నారో తెలుపుచూ కొటేషన్ ఆహ్వానించుచున్నాము. ది.07-01-2026 ఉదయం 11.00 గం॥లపు ఈ కార్యాలయం నందు అందించలెను. అర్హులైన తక్కువ ధరకు నాణ్యమైన విధముగా చేయువారిని ఎంచుకొనబడును. మిగిలిన వివరములకు ఆలయ కార్యాలయంనందు సంప్రదించవలెను. షరతులు షరా

టెండర్ షెడ్యూల్ ది.25-12-2025 ఉ.10.00 గం॥ల నుండి ది.07-01-2026 ఉ.10.30 గం॥వరకు విక్రయించబడును. రూ.500/-లు చెల్లించి టెండర్ షెడ్యల్ పొంది వారి ఆధార్ జిరాక్స్ కార్యాలయం నందు సమర్పించవలెను.

మిగతా వివరములకు 9491007575/9490225812

అయినవిల్లి
ది.24-12-2025
సం//-సహాయ కమీషనర్ & కార్యనిర్వహణాధికారి

PUBLICATION

IN THE COURT OF THE HON'BLE II ADDL DIST COURT : Dr. B. R. AMBEDKAR KONASEEMA DIST: AMALAPURAM
ARBEP No.131 of 2025 In AC No: 901 of 2015

Between:
Shriram Finance Limited, Amalapuram Branch, rep by its GPA holder **Subramaneswara Rao** ...D.Hr.
Vs
Kesineni Sridevi & another ...J.Drs
Jdr1: Kesineni Sridevi, W/o. Raghuveer, D.No.8-26, Heavens Residential School, Nagaram, Mamidikuduru (M) Dr.B.R.Ambedkar Konaseema District.

The above named D Hr company has instituted the above ARB EP against you, and the same stands posted to **02-01-2026** at **10.30 A.M.** for your appearance, you are hereby required to appear personally or through advocate attend before this Hon'ble court at 10.30 AM and file your objections if any, failing which the matter will be heard and determined in your absence exparte as per Law.
//by the orders of the Hon'ble court//

V.R.Vidya Sankaram,
Amalapuram Advocate, Amalapuram
Dt.23-12-2025 Cell: 98492 93793

PASSPORT LOST

On **19-12-2025** at 5 PM while I was returning from Head Post Office, Rajamahendravaram along with my original passport bearing **No. R3003274** issued at Visakhapatnam dated **23-08-2017** when I reached Kotipalli Bus Stand, at xerox centre, Rajamahendravaram for taking colour xerox, I found missing the Original Passport. If anybody traced it, please inform the same to me.

KARAKA BHANU VAISHNAVI
D.No. 40-11-28, Mangalavarapupeta
Rajamahendravaram Urban-533101
Cell: 7399225511

PASSPORT LOST

On **19-12-2025** at 5 PM while I was returning from Head Post Office, Rajamahendravaram along with my original passport bearing **No. R3003273** issued at Visakhapatnam dated **23-08-2017** when I reached Kotipalli Bus Stand, at xerox centre, Rajamahendravaram for taking colour xerox, I found missing the Original Passport. If anybody traced it, please inform the same to me.

KARAKA VAISALI
D.No. 40-11-28, Mangalavarapupeta
Rajamahendravaram Urban-533101
Cell: 9391280160

మహారాజశ్రీ I వ అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జివారి కోర్టు, రాజమండ్రి

E.P.No. 14/2025
OS No. 40/2022

Between :
T.V. లక్ష్మీ సత్యనారాయణ వగైరాలు– DHr's
మరియు
సింగంశెట్టి కోమల దీవ్ S/o. వెంకటేశ్వరరావు, ప్రొప్రైటర్ బెనెల్లి బైక్ షోరూం మరియు బరిస్టా కాఫీ షాప్, హిందు, వయస్సు 33 సం॥, తాడువాయి కాంప్లెక్స్, డో.నెం. 79-2-1/1, తిలక్‌రోడ్, రాజమహేంద్రవరం - JDr

ప్రకటన

పై నెంబర్ గల E.P. గ్రంధములో J.Dr. అయిన సింగంశెట్టి కోమల దీవ్ గారికి శ్రీకోర్టువారు ఎన్నిసార్లు నోటీసులుపంపినను అమలు జరగనందున పై E.P. గ్రంధమును శ్రీకోర్టువారు ది.31-12-2025 తేదీకు J.Dr. యొక్క హాజరు నిమిత్తం వాయిదా వేసినారని, పై E.P. గ్రంధములో J.Dr. కు ఏమైనా ఆక్షేపణలున్న యెడల పై తేదీన ది.31-12-2025 తేదీ ఉ. 10-30 ని॥ లగాయితూ కోర్టులో స్వయంగా గాని, ప్లీడరుగారి ద్వారా గాని హాజరై తెలియజేసుకోవలెనని లేని యెడల పై E.P. గ్రంధమును శ్రీ కోర్టువారు J.Dr. పరోక్షమందు తీర్మానించుదురని యీ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది.

శ్రీ కోర్టువారి అనుమతితో

శ్రీ సిహెచ్. వెంకటేశ్వరరావు
రాజమండ్రి పిటీషనర్ తరుపు అడ్వకెట్
20-12-2025 రాజమండ్రి

IN THE COURT OF THE HON'BLE VI JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT, AT HYDERABAD O.S.NO.3729 OF 2024

Between:
Union Bank of India, (erstwhile Andhra Bank merged in UBI) Credit Card Division, Koti, Hyderabad, represented by the Manager ...Plaintiff
And
Sri Yerramilli Venkata Satyavathi, S/o. Sri Radha Krishna Vara Prasad, aged about 58 years, Occ: Sole Proprietor, Iron and Cement, Siva Ram Iron and Metal Dealers, R/o. D.No.5-95, Satya Sai Nagar, Opp. Vetarnary Hospital, Ambajipeta, East Godavari District, Andhra Pradesh-533214 ...Defendant

The plaintiff filed the above numbered suit against you, for recovery of Rs.2,00,069.03Ps. (Rupees Two Lakh Sixty Nine and Three Paise only) together with subsequent interest @2.95% per month compounded monthly and service charges from date of suit till realization and costs and the same stands posted to **28-01-2026** for your appearance in person or through duly appointed Advocate at **10-30**A.M and if you fail to so appear, the matter will be decided on merits, in your absence.
(BY ORDER OF THE COURT)
Sd/- (S.VIKRAMADITYA BABU)
Counsel for the Plaintiff
H.No.16-11-16/T/5, West Prasanthnagar Colony, Moosarambagh, Hyderabad-500 036

IN THE COURT OF THE HON'BLE VI JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT, AT HYDERABAD O.S.NO.3381 OF 2024

Between:
Union Bank of India, (erstwhile Andhra Bank merged in UBI) Credit Card Division, Koti, Hyderabad, represented by the Manager ...Plaintiff
And
Sri O. Venkateswara Rao, S/o. Sri AmmiRaju, aged about 68 years, Occ; Business, Sri Vijayalaxmi Finance, R/o. D.No. 4-47, Katrenikona, East Godavari - 533212 ...Defendant

The plaintiff filed the above numbered suit against you, for recovery of Rs.1,90,298.02Ps. (Rupees One Lakh Ninety Thousand Two Hundred Ninety Eight and Two Paise only) together with subsequent interest @2.95% per month compounded monthly and service charges from date of suit till realization and costs and the same stands posted to **20-01-2026** for your appearance in person or through duly appointed Advocate at **10-30**A.M and if you fail to so appear, the matter will be decided on merits, in your absence.
(BY ORDER OF THE COURT)
Sd/- (S.VIKRAMADITYA BABU)
Counsel for the Plaintiff
H.No.16-11-16/T/5, West Prasanthnagar Colony, Moosarambagh, Hyderabad-500 036